వేలాన్ని అడ్డుకుంటాం..

- బొగ్గు బ్లాకులు ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనిచ్చే ప్రసక్తే లేదు
- సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే ఊరుకునేది లేదు
- మరో ఉద్యమాన్ని చేపట్టి వేలాన్ని అడ్డుకొని తీరుతాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి బుద్ధి చెబుతాం
- సింగరేణి కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయం
- టీబీజీకేఎస్ నూతన అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి
- 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ

మిర్యాల రాజిరెడ్డి

'సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది. ప్రైవేట్‌కు అప్పనంగా కట్టబెట్టి సంస్థ మనుగ డను, 40వేల మంది కార్మికుల భవిష్యత్‌ను ప్రశ్నార్థ కంగా మార్చాలని చూస్తున్నది. ఇటీవలి పరిణా మాలు చూస్తే దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సపోర్టు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. మరో పోరాటం చేసైనా సరే బొగ్గు బ్లాకులు వేలాన్ని అడ్డుకుంటాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి బుద్ధి చెబుతాం' అని టీబీజీకేఎస్ నూతన అధ్య క్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వేలానికి వ్యతిరేకంగా సోమవారం నుంచి పోరు బాట పడుతున్నామని, దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్న ఆయన, ప్రైవేట్ వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లో తట్ట బొగ్గు కూడా ఎత్తకుండా అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. – గోదావరిఖని, జూన్ 30

నమస్తే : బొగ్గుబ్లాకుల వేలంపై మీ వైఖరి ఎలా ఉండబోతున్నది?

సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు అంటగట్టడానికి కేంద్రం ప్రయ త్నిస్తున్నది. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ సపోర్టు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఎందుకంటే ఇటీవల బొగ్గు బ్లాక్‌ల వేలంపై కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి అధ్య క్షంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై, వేలాన్ని వ్యతిరేకిస్తున్నట్లు లెటర్ ఇచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకించినట్లయితే వేలానికి సంబంధించిన మీటింగ్‌కు హాజరయ్యే లెటర్ ఇవ్వాలా..? మరో రోజు ఇవ్వ వచ్చు కదా..? ఈ విషయం చాలా అనుమానాలకు తావిస్తున్నది. ఈ కారణం గానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ సింగరేణిలో టీబీజీకేఎస్ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లో బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో వెళ్లకుండా అడ్డుకొని తీరుతాం.

నమస్తే : సింగరేణి ప్రధాన సమస్యల పరిష్కారానికి ఏం చేయబోతున్నారు?

సీమాంధ్ర ప్రభుత్వాల హయాంలో సింగరేణి సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. తెలంగాణ ఏర్పాటుతో సింగరేణి సంస్థ ఒక నూతన అధ్యాయాన్ని ఆవిష్కరిం చేలా ముందుకు సాగుతున్నది. సీమాంధ్రలో కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాగా, సింగరేణి థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, ఇతర రాష్ట్రాల్లో గనుల నిర్వ హణ తెలంగాణ ఏర్పడిన అనంతరమే జరిగాయి. ఇప్పుడు సింగరేణి పరిస్థితి మళ్లీ పాత పద్ధతిలోకి వెళ్లే అవకాశం ఉంది. బీజేపీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వే లం పేరుతో సింగరేణి సంస్థకు సంబంధించిన గనులను ప్రైవేట్ వ్యక్తులకు అంట గట్టేందుకు ప్రయత్నిస్తున్నది. దీనిని గట్టిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. సంస్థ మనుగడను కాపాడేందుకు పోరాటం చేయాల్సిన అవశ్యకత ఎక్కువగానే ఉంది. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణిలో ప్రైవేట్ వ్యక్తులు ఒక తట్ట బొగ్గు కూడా ఎత్త కుండా అడ్డుకునేలా ముందుకు సాగుతాం. సంస్థలో ఇంకా అనేక సమస్యలు న్నాయి. వాటిపై ఎప్పటికప్పుడు ప్రతిపక్ష కార్మిక సంఘంగా పోరాటం చేస్తాం.

నమస్తే : టీబీజీకేఎస్ నూతన కమిటీ ఏర్పాటుకు కారణాలేంటి?

గతంలో టీబీజీకేఎస్‌లో ఉన్న ముఖ్య నాయకులు రాజీనామా చేయడంతో కమిటీ రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో సింగరేణి ఎన్నికల్లో పోటీలో లేకుండా పోవడం, అనంతరం అనేక కసరత్తుల తర్వాత 81మందితో కొత్త కమిటీని ఏర్పాటు చేశాం. ఇందులో నన్ను అధ్యక్షుడిగా ఎన్ను కున్నారు. అన్ని ఏరియా నుంచి అన్ని వర్గాల వారికి సెంట్రల్ కమిటీలో ప్రాతి నిధ్యం కల్పించాం. ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతాం.

నమస్తే : యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఎవరు ఉంటారు?

టీబీజీకేఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిని నియమించుకోవాల్సిన అవ సరం ఉంది. కార్మిక వర్గంతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో పాటు యూని యన్‌కు పెద్ద దిక్కుగా ఉండే వారిని ఎన్నుకుంటాం. త్వరలోనే ఎన్నిక విష యాన్ని తెలియజేస్తాం..

నమస్తే : డివిజన్ స్థాయిలో టీబీజీకేఎస్ ఏ విధంగా ఉంది?

టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీతో పాటు అన్ని రకాలుగా అధ్యయనం చేసి డివి జన్ కమిటీలు ఏర్పాటు చేశాం. సంస్థలోని 11 డివిజన్‌ల్లో ఉపాధ్యక్షులను నియ మించాం. త్వరలో క్షేత్రస్థాయిలో అన్ని కమిటీలు ఏర్పాటు చేసి, మరోసారి సింగ రేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా అవతరించడానికి ప్రయత్నాలు చేస్తాం.

నమస్తే : గతంలో బీఆర్ఎస్‌తో అనుబంధంగా ఉన్న మీరు ఇప్పుడేం చేయబోతున్నారు?

వాస్తవంగా ఏ కార్మిక సంఘం ఏడుగురు సభ్యులతో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్పుడు వారు ఎవరికి అనుబంధంగా ఉంటామనే విషయాన్ని తెలియజేయా ల్సిన అవసరం లేదు. తెలంగాణ ఏర్పాటుకు ముందు నుంచి బీఆర్ఎస్‌తోనే టీబీజీకేఎస్ కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సింగరేణి సంస్థను అధోగతి పాలు చేయడానికి చూస్తున్నట్లుగా అర్థమవుతోంది. ఈ క్రమంలో టీబీజీకేఎస్ బీఆర్ఎస్ పార్టీతోనే అనుబంధం కొనసాగించాలని భావిస్తున్నది. తాము టెక్నిక ల్‌గా ఏ పార్టీకి అనుబంధం లేకున్నా వాస్తవానికి మాత్రం బీఆర్ఎస్‌తోనే అనుబంధంగా ఉండాలని భావిస్తున్నాం.

గనుల వేలంపై పోరుబాట

- సింగరేణి రక్షణకు కార్మిక సంఘాల యుద్ధభేరి
- ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ మినహా మెజార్టీ యూనియన్లు సై
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఉద్యమం
- ఇప్పటికే టీబీజీకేఎస్ కార్యాచరణ
- నేటి నుంచే దశలవారీగా నిరసనలు
- బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 9న ఖనిలో మహాధర్నాకు కేటీఆర్ రాక

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియపై కార్మిక సంఘాలు పోరుబాట పట్టాయి. ప్రైవేట్‌కు కట్టబెడితే దాదాపు 40 వేల మంది కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లపై యుద్ధభేరి మోగిస్తున్నాయి. గుర్తింపు కార్మిక సంఘ మైన ఏఐటీయూసీ, మరో జాతీయ కార్మిక సంఘమైన ఐఎ న్‌టీయూసీ ఇప్పటివరకు తమ వైఖరిని తెలియజేయక పోగా, మిగతా సంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించిన టీబీజీకేఎస్.. బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతుతో పోరాడనున్నాయి. సోమ వారం నుంచి గనులపై దశలవారీగా నిరసనలు తెలుపుతా మని, 9న ఖనిలో మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటున్నారని యూనియన్ పేర్కొంది.
– గోదావరిఖని, జూన్ 30

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణిపై అనేక కుట్రలు చేస్తున్నది. బొగ్గుబ్లాకులను వేలం వేసి ప్రైవేట్‌కు కట్టబెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సింగరేణి కార్మిక సంఘాలు కన్నెర్రజేస్తున్నాయి. ఒక్కసారిగా పోరు బాటలోకి వెళ్లిపోయాయి. బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తు లకు అప్పగిస్తే దాదాపు 40వేల మంది కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం పొంచి ఉండగా, మెజార్టీ కార్మిక సంఘాలు ఆందోళనలకు సిద్ధమయ్యాయి. గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న ఏఐటీయూసీ ఇప్పటి వరకు స్పష్ట మైన ప్రణాళిక లేకుండా, తమ వైఖరిని తెలియజేయకపో వడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. మరో జాతీయ కార్మిక సంఘం కాంగ్రెస్‌కు అనుబంధమైన ఐఎన్‌టీయూసీ సైతం వేలానికి వ్యతిరేకమని చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం, ఆ పార్టీ వైఖరి ఎలా ఉంటుందో తెలియకపోవడంతో ఏ నిర్ణయం తీసుకోలేకపో తున్నది. ఇదిలా ఉంటే రెండ్రోజుల కింద శ్రీరాంపూర్‌లో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌తోపాటు ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ ఇతర సంఘాల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే నెల 3న హైదరాబాద్ సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో కార్మిక సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తా మని రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

స్పష్టమైన వైఖరితోనే బీఆర్ఎస్, టీబీజీకేఎస్

సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని బీఆర్ఎస్ పేర్కొంటున్నది. అధికారంలో ఉన్న పదేండ్లలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కింది. ఆంధ్రా వలసవాదుల కుట్రలో తీవ్రంగా నలిగిపోయిన సంస్థను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లి కోల్ ఇండియాలో లేని అనేక హక్కులు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కింది. బీఆర్ఎస్ హయాంలో ప్రగతి బాటలో పయనించిన సింగరేణి సంస్థకు సంబంధిం చిన బొగ్గు బ్లాక్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలం వేయాలనే కుట్రలను సహించేది లేదని తేల్చి చెప్పుతూ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ సిద్ధమ వుతున్నది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అనుబంధ సంఘం, సింగరేణి సంస్థలో దశాబ్ద కాలానికిపైగా గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికుల రక్షణే ధ్యేయంగా ముందు సాగుతామని పేర్కొంటున్నది. ఈ క్రమంలో బొగ్గు బ్లాక్‌లకు వ్యతిరేకంగా కలిసి వచ్చే కార్మిక సంఘా లతో ముందుకు సాగుతామని ప్రకటించింది.

నేటి నుంచే పోరుబాట

సింగరేణిని కాపాడుకునేందుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోరాటానికి సిద్ధమైంది. సోమవారం నుంచి సింగరేణి వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యా ల రాజిరెడ్డి స్పష్టం చేశారు. 1న గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడంతో పాటు గని అధికారు లకు వినతిపత్రాలు అందజేస్తామని, 3న అన్ని ఏరి యాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం, 6న సింగరేణిలోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, జీఎంలకు వినతిపత్రాలు అందజేత, 9న గోదావరిఖని పట్టణంలో మహాధర్నా ఉంటుందని, దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ ఆర్ హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజ రయ్యే అవకాశం ఉందని మిర్యాల రాజిరెడ్డి తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, జూన్ 30 : నిత్య ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆది వారం పట్టణంలోని సుభాష్‌కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్‌లో పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యాన మహాస భకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాకాహార సమాజ నిర్మాణానికి పత్రికలు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఆజాంనగర్ సరస్వతీ వేద పాఠశాల వ్యవస్థాపకుడు వంగల నరసింహాచార్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

టేకుమట్ల : మండల కేంద్రంలో వెంకట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ ఏకు మల్లేశ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ ఏకు నవీన్ ఏర్పాటు చేసిన అంబే ద్కర్ విగ్రహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ యాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సూచిం చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సదానందం

రత్నం అవినాశ్

గౌరపతిశర్మ

రఘోత్తంరెడ్డి

టీబీజీకేఎస్ కేంద్ర కమిటీలో భూపాలపల్లి నేతలకు చోటు

జయశంకర్ భూపాలపల్లి. జూన్ 30 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అను బంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కేంద్ర కమిటీలో భూపా లపల్లి నాయకులకు స్థానం దక్కింది. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ బలోపేతంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని డివిజన్లలో కమిటీలను నియమించారు. సెంట్రల్ కమిటీ లను ఏర్పాటు చేశారు. మొత్తం 81 మందితో కేంద్ర కమిటీని ఏర్పాటు చేయ డంతో పాటు బ్రాంచ్ కమిటీలను సైతం ఏర్పాటు చేశారు. కాగా, కేంద్ర కమిటీలో భూపాలపల్లి నేతలకు టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్థానం కల్పించారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా భూపాలపల్లిలోని కేటీకే ఓసీ-2లో పంపు ఆపరేటర్‌గా పని చేస్తున్న నల్లబెల్లి సదానందాన్ని ఎన్నుకున్నారు. అలాగే, కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శిగా కేటీకే ఓసీ-2లో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న రత్నం అవినాశ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కేటీకే ఓసీ-2లో జన రల్ మజ్దూర్‌గా పని చేస్తున్న వారణాశి గౌరీపతిశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కేటీకే 5 ఇంక్లైన్‌లో ఫ్యాన్ ఆపరేటర్‌గా పని చేస్తున్న తుమ్మేటి రఘోత్తంరెడ్డిని ఎన్నుకు న్నట్లు మిర్యాల రాజిరెడ్డి ప్రకటించారు. అలాగే, కేంద్ర కమిటీ సభ్యులుగా అన్నాడి మల్లారెడ్డి, దేవరకొండ మధు, కుమారస్వామి ఎన్నికయ్యారు. కాగా, తమ ఎన్ను కున్న మిర్యాల రాజిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పకడ్బందీగా కట్ట మరమ్మతు చేయాలి

చిట్యాల, జూన్ 30 : మండల కేంద్ర శివారులోని వెంకట్రావుపల్లి(సి) పెద్దచె రువు కట్ట మరమ్మతులో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని బీఆ ర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షుడు మాస్ రమేశ్ అన్నారు. గతేడాది కురిసిన వర్షా నికి చెరువు కట్ట తెగిపోవడంతో నీరు నిలవకుండా పోయిందన్నారు. దీంతో మర మ్మతు పనులను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించగా వాటిని నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు కట్ట మరమ్మతు పను లను పరిశీలించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మహదేవపూర్, జూన్ 30 : మండలంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకా రం.. భూపాలపల్లికి చెందిన పొన్న శ్రీనివాస్, పొన్న రాజేశ్ ఓమ్నీ వాహనంలో భూపాలపల్లి నుంచి మహదేవపూర్ మీదుగా మహారాష్ట్రలోని సిరొంచకు అక్ర మంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో మండల కేంద్రంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వాహనంలో 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేశారు.

దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

కాటారం, జూన్ 30 : దళిత బంధు పథ కంలో ఎంపికైన లబ్ధిదారులకు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీ ఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేం ద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం నిరుపేద దళితులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో దళిత బంధు పథకం ప్రవే శపెట్టి, లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో నిధులు కలెక్టర్ల ఖాతాల్లోనే ఫ్రీజ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడితే అదే దళిత బంధు పథకాన్ని రూ.12లక్షలకు పెంచుతా మని హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, ఇప్పటివరకూ ఆచరణలో అతీగతి లేదన్నా రు. గత ప్రభుత్వం ఎంపిక చేసిన రెండో విడు త యూనిట్లకైనా వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు

వెంకటాపురం(నూగూరు) జూన్ 30 : మండల పరిధిలోని పాలెం గ్రామ సమీ పంలో ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల మండలం నుంచి వచ్చివెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేక రించి పంపించారు. తనిఖీల్లో సీఆర్పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక

ములుగురూరల్, జూన్ 30 : ములుగు జిల్లా కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ వాకర్స్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా యా సం రవికుమార్, ఉపాధ్యక్షుడిగా గండ్రత్ జయాకర్, కార్యదర్శిగా కొనుపుల సంపత్, సహాయ కార్యదర్శిగా మానేపల్లి చలప తిరావు, కోశా ధికారిగా గండ్రత్ మహేం దర్, ము ఖ్య సలహాదారుడిగా గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, డైరెక్టర్లుగా దాదా రాం బాబు, నడిగొటి రామస్వామి, తోట రామ దాసు ఎన్నికయ్యారు.

బాధితుడికి ఆర్థిక సాయం

మంగపేట, జూన్ 30: మండలంలోని కమలాపురానికి చెందిన బిల్ట్ కాంట్రాక్టు కార్మికుడు గోలి రామకృష్ణ ఫ్యాక్టరీ నిలిచిపో వడంతో కొద్ది రోజుల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్తుండగా రోడ్డు ప్రమా దానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. విషయాన్ని జ్వాలా ట్రస్టు ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేశ్ తన మిత్రుడైన కట్కూరి మనోజ్‌కు తెలుపగా ఆయన రూ2వేలతో పాటు, రైస్ బ్యాగ్ సమకూర్చాడు. వీటిని ఆది వారం రామకృష్ణకు ట్రస్టు బృందం అంద జేసింది. కార్యక్రమంలో ట్రస్టు గౌరవ సలహా దారుడు సయ్యద్ బాబా, కార్యవర్గ సభ్యులు రోహిత్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకు సాయమందిస్తున్న ట్రస్టు బృందం

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

కాళేశ్వరం, జూన్ 30 : రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని వెంటనే నియమించాలని బీఆర్ఎస్ మహదేవపూర్ మండల యువ నాయకుడు పోటు శ్రావణ్‌రెడ్డి ఆదివారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికీ విద్యా శాఖకు మంత్రిని నియ మించకపోవడం ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి పరిపాలనా లోపమని ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టి లో ఉంచుకొని విద్యాశాఖ మంత్రి నియమించాలని కోరా రు. ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.

ఇసుక లోడింగ్‌లో నిర్లక్ష్యం

- చార్జీలు రూ.5వేలు చొప్పున వసూలు
- పత్తాలేని టీఎస్ఎండీసీ సిబ్బంది, నిర్వాహకులు
- ఆందోళనలో లారీ డ్రైవర్లు

ఏటూరునాగారం, జూన్ 30 : మండల కేంద్రంలోని పట్టా భూముల్లో వేసిన ఇసుక మేటల క్వారీ వద్ద లోడింగ్ కోసం వచ్చిన లారీ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా తాము ఇసుక కోసం పడిగాపులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీడీలు, ఇసుక లోడింగ్ చార్జీల పేరిట కాంట్రాక్టర్ రూ.5000 చొప్పున తీసుకుని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ లారీ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఇసుక క్వారీలో లోడింగ్ కోసం హైదరా బాద్ నుంచి సుమారు 25 లారీలు వచ్చాయి. వీరంతా మూడు రోజులు నుంచి ఇసుక కోసం ఎదురు చూస్తున్నారు. శనివారం రాత్రి లోడింగ్ కోసం వెళ్లిన లారీల్లో ఇసుక లోడింగ్ చేయకుండా వర్షం

ఆందోళన వ్యక్తం చేస్తున్న లారీడ్రైవర్లు

వస్తే లారీలు క్వారీలోనే ఉండాల్సి వస్తుం దని, వాగుపై నుంచి వేసిన తాత్కాలిక రోడ్డు దాటి అవతలి వైపు పెట్టుకోవాలని కాంట్రాక్టర్ చెప్పడంతో వారంతా వాగు దాటించి పార్కింగ్ స్థలంలో లారీలను నిలుపుకున్నారు. అయితే, ఆదివారం ఉదయం లోడింగ్ చేసేందుకు కాంట్రాక్టర్ క్వారీ వద్దకు రాకుండా అసిస్టెంట్లతో మాట్లాడిస్తున్నారని, లోడ్ చేసిన లారీలు వాగు దాటలేవంటూ కుంటి సాకులు చెబు తున్నారని డ్రైవర్లు ఆరోపించారు. ఖాళీ లారీలను పలుమార్లు దాటించి రోడ్డు పటి ష్టంగానే ఉన్నట్లు చెప్పినా కూడా పట్టించు కోకుండా తమ డీడీలు మరో క్వారీకి ట్రాన్స్‌ఫర్ చేశారని, అక్కడికి వెళ్లాలని చెబు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని వాపోతు న్నారు. మూడు రోజులుగా ఇక్కడే పడిగా పులు పడుతున్న తమకు న్యాయం జరి గేలా చూడాలని వారు కలెక్టర్, ఎస్పీని వేడుకుంటున్నారు. కనీసం సోమవారం అయినా లోడింగ్ చేసి, తమను పంపించా లని డ్రైవర్లు వేడుకుంటున్నారు. క్వారీ నిర్వ హణ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే తాము ఇబ్బందులు పడుతున్నామని, సరిగా తిండి, నీళ్లు కూడా ఇక్కడ దొరకడం లేదని రాత్రి, పగలు వేచి ఉండాల్సి వస్తుందని ఆరోపించారు.

తహసీల్‌లో ప్రతి సోమవారం ప్రజావాణి

భూపాలపల్లి రూరల్, జూన్ 30 : జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. భూ సమస్యల పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యుల్‌పై ప్రజలు దరఖాస్తు చేసుకునేలా తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌లు, మీ సేవా కేంద్రాల్లో ప్రజలకు తెలిసేలా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తహసీల్దార్లు తక్షణ చర్యలు చేపట్టాలని, మండల స్థాయిలో పరిష్కారం కాని పక్షంలో కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి రావాలని ప్రజలకు సూచిం చారు. ఉదయం 10.30 గంటలకు జిల్లాలోని తహసీల్దార్ కార్యా లయాల్లు, కలెక్టరేట్‌లో ప్రజావాణి ఉంటుందని పేర్కొన్నారు.

నూతన చట్టాలతో ప్రజలకు సత్వర సేవలు

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూన్ 30 : సోమవారం నుంచి భారత ప్రభుత్వ నూతన నేర, న్యాయ చట్టాలు అమలులోకి రానున్నా యని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీస్ అధి కారులు, సిబ్బందికి నూతన చట్టాలపై నెల రోజుల పాటు నిర్వ హించిన శిక్షణ ముగింపు సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా